సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com



ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
ఆదివారం | 21 | జూలై | 2024 | పేజీలు : 8


ముద్ర, జ్వాలామాలినీగా దర్శనమిచ్చిన శ్రీ భద్రకాళి అమ్మవారు



అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న హైకోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ మౌషమి భట్టాచార్య



2 లో

## చెన్నారావుపేట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన సిపి

భవనం పై ఖాళీ మద్యం బాటిళ్లు, బాటిళ్ళ అట్టా పెట్టెలు ఉండడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన సిపి

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



# దంచికొడుతున్న భారీ వర్షం

జిల్లా వ్యాప్తంగా రెడ్ అలర్ట్

అప్రమత్తమైన అధికార యంత్రాంగం

పొంగి పొర్లుతున్న వాగులు, వంకలు

పలుచోట్లు రాకపోకలకు అంతరాయం



భూపాలపల్లి ఓసిలో నిలిచిపోయిన బొగ్గు ఉత్పత్తి

సింగరేణికి భారీ నష్టం

2 లో

## పోలీసుల సేవలకు జిల్లా ప్రజల సెల్యూట్

పోలీస్ అధికారుల సేవలకు ప్రజల నుండి ప్రశంసలు

జోరుగా వర్షం కురుస్తున్న నిరంతరాయంగా పనులు

జాతీయ రహదారిపై రాకపోకలకు ఇబ్బంది కలగకుండా పోలీసుల చర్యలు



2 లో

## మేడారంలో సమ్మక్క పూజారి మృతి



2 లో




# దంచికొడుతున్న భారీ వర్షం



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జులై 20 మేజర్ న్యూస్ సూర్య: గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో జిల్లాలో రెడ్ అలర్ట్ అధికార యంత్రాంగం అప్రమత్తమయ్యారు ముంపు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించారు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె లు శనివారం గోదావరి పరివాహక ముంపు ప్రాంతాలను పరిశీలించారు. ముఖ్యంగా భూపాలపల్లిలోని ఓసి 2 గణపురం మండలంలోని ఓసి 3 లో పూర్తిగా బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలలో జిల్లాలోని పలు వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. గణపురం మండలంలోని మోరంచవాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో అప్పయ్యపల్లి-వెళ్తుర్లపల్లి మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. మానేరు వాగు, చలివాగుకు వరద పోటెత్తుతుంది. కాటారం మండలం దామెరకుంట మల్లారం మధ్యన పెద్దవాగు ఉధృతంగా ప్రవహిస్తుండగా గంగపురి మల్లారం మధ్యం అలుగువాగు లోలెవల్ వంతెనపై భారీగా నీరు ప్రవహిస్తుండటంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. పోలీసులు వాగు దాటకుండా హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసి రాకపోకలు నిలిపివేశారు. మల్హర్ మండలం మానేరు వాగు, ఆరెవాగు, బలుసుల వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. మహాముత్తారం మండలంలోని కేశవపూర్ పెద్దవాగు వద్ద లోలెవల్ వంతెన పై వరద ప్రవాహం ఉండటంలో మేడారం- కాటారం ప్రధాన రహదారి పై రాకపోకలు నిలిచిపోయాయి. పలు చోట్ల పత్తి తదితర పంటలు నీటమునిగాయి.

### సింగరేణి కి భారీ నష్టం

### సింగరేణి ఓసీ 2,3లో బొగ్గు ఉత్పత్తికి విఘాతం

భూపాలపల్లి సింగరేణి ఏరియాలోని ఓసీ 2,3లలో భారీగా వర్షం నీరు వచ్చి చేరడంలో శుక్ర, శనివారాల్లో ఓబీ పనులు, బొగ్గు ఉత్పత్తికి విఘాతం ఏర్పాడిందని, రెండు రోజుల్లో సుమారు 5000 మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయినట్లు దీంతో భారీగా నష్టం వాటిల్లినట్లు సింగరేణి అధికారులు తెలిపారు.

## పరకాల పోలీస్ స్టేషన్‌లో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్



పరకాల , జూలై 20, మేజర్ న్యూస్ : పరకాల పోలీస్ స్టేషన్ లో నూతనంగా ఎస్ హెచ్ ఓ గా బాధ్యతలు స్వీకరించిన వి .క్రాంతి కుమార్ శనివారం పరకాల పోలీస్ స్టేషన్లో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. పరకాల, నడికుడ మండలాలకు చెందిన రౌడీ షీటర్లను పోలీస్ స్టేషన్ కు పిలిచి వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడవద్దని, ఎలాంటి నేరాలకు పాల్పడవద్దని సత్ప్రవర్తనతో కలిగి ఉండాలని సూచించారు. ఎవరైనా అసాంఘిక చర్యలకు పాల్పడినట్లయితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మేడారంలో సమ్మక్క పూజారి మృతి

తాడ్వాయి జులై 20 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని మేడారంలో సమ్మక్క పూజారి  మల్లెల ముత్తయ్య (50) శనివారం ఉదయం మృతి చెందారు. గత కొద్ది రోజులుగా ఆన రోగ్యంతో బాధపడుతూ ముత్తయ్య తీవ్రస్తవస్థకు గురై వెంటనే కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించే లోపు మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు.అయనకు కొడుకు, కూతురు, భార్య ఉన్నారు.ఆయన మృతితో మేడారంలో విషాదషాయలు అలుముకున్నాయి. పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

## పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



హనుమకొండ సూర్య ప్రతినిధి , జూలై 20, మేజర్ న్యూస్: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో  గత రెండు రోజులు గా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులను ఆదేశించారు. వర్షాల కారణంగా  వాగులు, చెరువుల్లో పెద్ద స్థాయిలో వరద నీరు వస్తుండడంతో ముందస్తు జాగ్రత్తగా పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులను అప్రమత్తం చేశారు. ప్రధానంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ని వరద నీరు ప్రవహించే వాగులు, చెరువులపై పోలీసులు ప్రత్యేక  దృష్టి పెట్టాలని, అధికారులు వాగుల్లో నీటి ప్రవాహంపై పోలీస్ అధికారులు క్షేత్ర స్థాయిలో సందర్శించి  వరద నీటి ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ముఖ్యంగా ట్రై సిటీ తో పాటు, గ్రామాల్లో గతంలో ముంపుకు గురైన ప్రాంతాలను సందర్శించి ఒక వేళ ఈ వర్షాలకు నివాస ప్రాంతాలు ముంపుకు గురైయ్యే అవకాశాలు ఉంటే  అధికారులు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలతో పాటు సంబంధిత ఇతర ప్రభుత్వ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు.

## చెన్నారావుపేట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన సిపి

### భవనం పై ఖాళీ మద్యం బాటిళ్లు, బాటిళ్ళ అట్టా పెట్టెలు ఉండడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన సిపి


### కేసులు పెండింగ్ లో లేకుండా చూసుకోవాలి

### గంజాయి, డ్రగ్స్ వంటి వాటి పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

చెన్నారావుపేట జూలై 20 (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు. శనివారం ఆయన పోలీస్ స్టేషన్ కు చేరుకొని పోలీస్ స్టేషన్ చుట్టూ ఉన్న పరిసరాలను, పోలీస్ స్టేషన్ భవనం పైకి ఎక్కి సెంట్రీ పోస్టును పరిశీలించారు. భవనం పైకి వెళ్లి చూసేసరికి ఖాళీ మద్యం బాటిళ్లు, మద్యం బాటిళ్లకు సంబంధించిన అట్టా పెట్టెలు దర్శనం ఇవ్వడంతో ఒక్కసారిగా





ఖంగు తిన్నారు.పోలీస్ స్టేషన్ పరిసరాలు ఇలాగేనా ఉండేది ఏం చేస్తున్నావు.. అంటూ స్థానిక ఎస్ఐ గూడ అరుణ్ కుమార్ ను ప్రశ్నిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాక పోలీస్ స్టేషన్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయంటూ మండిపడ్డారు. అపరిశుభ్రంగా ఉన్న పోలీస్ స్టేషన్ పరిసరాలను వెంటనే పరిశుభ్రంగా చేయాలని పోలీస్ స్టేషన్ చుట్టూ ఉన్న ఖాళీ స్థలంలో మొక్కల పెంపకం చేపట్టాలన్నారు. అలాగే పోలీస్ స్టేషన్ లో పెండింగ్ కేసులు లేకుండా చూసుకోని దర్యాప్తులో ఉన్న కేసులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. అంతేకాక ప్రతిరోజు పోలీస్ స్టేషన్ కు వచ్చే వారి పట్ల మర్యాదగా ప్రవర్తించాలని సూచించారు. ప్రతిరోజు గ్రామాలలో తనిఖీలు నిర్వహింస్తూ గుట్కా, గంజాయి, డ్రగ్స్ వంటి వాటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని కోరారు. విధుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. అనంతరం పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. వివిధ కేసులకు సంబంధించిన ఫైళ్లను పరిశీలించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆయన వెంట నర్సంపేట ఏసీపీ కిరణ్ కుమార్, నెక్కొండ సిఐ చంద్రమోహన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్లో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ ప్రతినిధి,జులై 20,మేజర్ న్యూస్(సూర్య): జిల్లాలో రానున్న రెండు, మూడు రోజుల్లో భారీ వర్షాలు పడే ఆవకాశం ఉందని నీటి ప్రవాహముల దగ్గరగా ఉన్నపుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ నెంబర్ 7995074803 ను ఏర్పాటు చేశామన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.వర్షాల వేళ ఉరుములు, మెరుపులు వచ్చే సమయంలో పిడుగుపాటుకు ఆవకాశం ఉంటుందని, కావున చెట్లు కింద, చెట్ల సమీపములో, టవర్స్ దగ్గర ఉండరాదన్నారు. ఉరుములు, మెరుపులు వచ్చే సమయంలో ఎలక్ట్రికల్, వస్తువులు, మొబైల్ ఫోన్ ఉపయోగించరాదని, విద్యుత్ తీగలకు, విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలన్నారు. అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ కోరారు.

## హిమ్మత్ నగర్ పాఠశాలకు స్పీకర్ బహుకరణ




జఫర్ గడ్, జులై 20 మేజర్ న్యూస్ (సూర్య) : మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హిమ్మత్ నగర్ లో గత కొన్నేళ్లుగా విధులు నిర్వహించి ఇటీవల జరిగిన బదిలీలు.. పదోన్నతులలో భాగంగా ఈ పాఠశాల నుండి బదిలీ అయిన ఉపాధ్యాయులు నక్క కుమార్ పోలేపల్లి లక్ష్మణ్,మహ్మద్ సలావుద్దీన్.. పుష్పాల సుమలత హిమ్మత్ నగర్ పాఠశాలక్కు 16000 విలువైన స్పీకర్ బహుకరించారు...ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంగు జయప్రకాశ్ కు ఈ స్పీకర్ అందజేశారు... ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంగు జయప్రకాశ్ మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా ఈ పాఠశాల లో వివిధ విషయ నిపుణులు గా విధులు నిర్వర్తించి బదిలీ..పదోన్నతులతో ఈ పాఠశాల నుండి వెళ్ళిన ఈ ఉపాధ్యాయులు ఇంతటి విలువైన వస్తువును పాఠశాలకు అందించడం ఎంతో గొప్ప విషయం అన్నారు...విద్యార్థుల ఆదరాభిమానాలు... తల్లిదండ్రుల మన్ననలు పొందిన ఈ ఉపాధ్యాయుల విధి నిర్వహణ ఎంత స్ఫూరిదాయకమో అర్థం అవుతోందన్నారు...ఈ సందర్భంగా ఈ ఉపాధ్యాయులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ రాపర్తి రమ.. గ్రామ మాజీ సర్పంచ్ తాటికాయల అశోక్.. మాజీ ఎంపీటీసీ సభ్యురాలు యార నీలమ్మ సోమిరెడ్డి..మాజీ విద్యా కమిటీ చైర్ పర్సన్ యార మంజుల రవి పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# జమకాని రైతు రుణాలను పరిష్కరిస్తాం

### జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జనగామ జిల్లా ప్రతినిధి, జూలై 20, మేజర్ న్యూస్: రైతు రుణాల చెల్లింపు లో చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామ ఇండియన్ బ్యాంక్ లో ఏర్పడిన సాంకేతిక సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో రైతులకు అందిస్తున్న రుణమాఫీ తీరును అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ లు కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత బ్యాంక్ , మండల వ్యవసాయ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిల్పూర్ మండలం మల్కాపూర్ ఇండియన్ బ్యాంక్ లో ఏర్పడిన సాంకేతిక కారణం వలన మొదటి విడత లక్ష లోపు రుణాలు కొందరికే వచ్చాయని రైతులు ఆందోళన చెందరాదని తెలిపారు.





సాంకేతిక సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి రైతులందరికీ రుణాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ రైతులకు భరోసా ఇచ్చారు. రుణమాఫీ ప్రక్రియను ఆర్డీవోలు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు పరిష్కరిస్తూ లబ్ధిదారులకు అండగా నిలవాలన్నారు. సమస్యల తక్షణ పరిష్కారానికి జిల్లా స్థాయిలో తెలిసేలా వ్యవసాయ శాఖ, బ్యాంక్, మండల స్థాయి అధికారులు 12 మండలాలకు మండలాల వారీగా వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేయాలన్నారు. అధికారులు సాధ్యమైనంత వరకు మండల స్థాయిలోనే సమస్యలు పరిష్కరిస్తూ రుణమాఫీ సజావుగా జరిగేలా కృషి చేయాలన్నారు. ప్రధానంగా ఎక్కువమంది రుణమాఫీ రైతులు ఉన్న గ్రామాలను ప్రాతిపదిక గా తీసుకొని త్వరితగతిన పరిష్కరించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో డిప్యూటీ కలెక్టర్ సుహాసిని జనగామ, స్టేషన్ఘన్పూర్ ఆర్డీవోలు కొమరయ్య, వెంకన్న, వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్ లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీధర్, మండల వ్యవసాయ శాఖ అధికారులు బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

# లక్నవరం చెరువుకు కొనసాగుతున్న వరద ప్రవాహం

### 19 అడుగులకు చేరుకున్న నీటిమట్టం

గోవిందరావుపేట, జులై 20 (మేజర్ న్యూస్ సూర్య) : ప్రముఖ పర్యాటక కేంద్రమైన లక్నవరం చెరువులోకి వరద నీటి ప్రవాహం వచ్చి చేరుతుంది. గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు ఉప్పొంగి వస్తుండడంతో శనివారం ఉదయం వరకు లక్నవరం నీటిమట్టం 19 అడుగులకు చేరుకుంది. వరద ప్రవాహం కొనసాగుతుండగా ఆదివారం ఉదయం వరకు 21 ఫీట్ల అడుగులకు వరద నీరు వస్తుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కాగా మరో రెండు రోజులు భారీ వర్షాల నేపథ్యంలో లక్నవరం చెరువు పూర్తి నీటిమట్టానికి చేరుకునే అవకాశం ఉందని తెలుస్తుంది. 33 అడుగుల సామర్థ్యం గల లక్నవరం చెరువులోకి ఇప్పటికే 19 అడుగుల నీరు వచ్చి చేరడంతో రైతుల్లో ఆనందం నెలకొంది. వర్షాకాల పంటకు ప్రస్తుత నీటిమట్టంతో డోకా ఉండదు. అయితే చెరువు పూర్తిగా నిండితేనే రెండు పంటలకు సాగునీరు అందుతుంది. మండలంలో వేలాది మంది రైతులు ప్రధానంగా లక్నవరం చెరువు మీదనే ఆధారపడి వ్యవసాయం సాగిస్తుండగా అన్నదాతకు కల్పతరువుగా ఉన్న లక్నవరం చెరువు పూర్తిగా నిండాలని అన్నదాతలు ప్రార్థిస్తున్నారు.




# సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే దొంతిల చిత్రపటానికి క్షీరాభిషేకం



చెన్నారావుపేట జూలై 20 (సూర్య మేజర్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏకకాలంలో రుణమాఫీ చేసినందుకు గాను అమృతండా గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డిల చిత్రపటానికి శనివారం క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం టపాసులు కాల్చి సంబరాలను చేపట్టారు. రైతులకు రుణమాఫీ చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమృతండా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బోడ నరసింహ, అమృతండా మాజీ ఉపసర్పంచ్ వెంకటేశ్వర్లు, మాజీ వార్డ్ మెంబర్ బోడ దన్ సింగ్, పంతులు, భూక్య బాలు, బానోతు మంగీలాల్, బోడ ప్రవీణ్, బానోతు బిక్షపతి, నునావత్ రాజు, నునావత్ నర్సు, బోడ వీరాసింగ్, బానోతు భాస్కర్, బానోతు పూలు, బోడ రవి, బోడ కృష్ణ, బోడ మీటియా, వీరా సింగ్, భూక్య తారా సింగ్, బోడ ప్రవీణ్, భూక్య శ్రీనివాస్, లావుడియా సంతోష్, బోడ రాజు, బోడ వాల్య, బానోతు కృష్ణ, బోడ భీమ్లు, బోడ బాలు, భూక్య సుక్య, బానోతు రెడ్డి, గ్రామ కార్యకర్తలు, పాల్గొన్నారు.



## దాశరథి కృష్ణమాచార్యులు శతజయంతి

### ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

### ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు

మహబూబాబాద్, టౌన్, జులై 20, మేజర్ న్యూస్ (సూర్య): దాశరథి శత జయంతి ఉత్సవాల ప్రారంభసభను ఈనెల 22న మహబూబాబాద్ లో నిర్వహిస్తున్న సందర్భంగా ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఈనెల 22న దాశరథి గారి స్వగ్రామమైన చిన్నగూడూరు మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించి చిన్నగూడూరు నుండి మహబూబాబాద్ వరకు బైక్ ర్యాలీ అనంతరం మహబూబాబాద్ లో ప్రారంభసభ నిర్వహించడం జరుగు తుందని ఈ కార్యక్రమానికి జిల్లాలోని ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, కవులు హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి , బానోత్ రవికుమార్, గునిగంటి కమలాకర్, జెర్రిపోతుల వెంకన్న, మంగళంపెల్లి కన్నా, వార్డు కౌన్సిలర్ ఎడ్ల వేణుమాధవ్, డౌలాగర్ శంకర్, అంబాల శివకుమార్, కరుణాకర్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

### కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌కు భూములు ఇచ్చిన నిర్వాసితులకు

# టౌన్‌షిప్ ఏర్పాటుకు వేగవంతంగా చర్యలు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ టౌన్, జూన్ 20, మేజర్ న్యూస్: కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ భూములు ఇచ్చిన నిర్వాసితులకు టౌన్ షిప్ ఏర్పాటుకు వేగవంతం గా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్, భూ సేకరణ పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ కు భూముల





అప్పజెప్పిన నిర్వాసితులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లా పర్యటనలో ఆదేశించిన విధంగా టౌన్షిప్ ఏర్పాటు చేసి అందులో అవసరమైన మౌలిక సదుపాయాలైన పాఠశాల, కమ్యూనిటీ హాల్, ప్లే గ్రౌండ్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుకు డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ సిద్ధం చేసి సమర్పించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అదేవిధంగా మ్యాప్ లను కూడా సిద్ధం చేసి సమర్పించాలని ఇరిగేషన్, టిజిఐఐసి అధికారులను ఆదేశించారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి ఆర్డీవో కృష్ణవేణి, టిజిఐఐసీ జోనల్ మేనేజర్ అజ్మీర స్వామి, ఈ ఈ సునీత, జిల్లా ఆర్ అండ్ బి అధికారి జితేందర్ రెడ్డి నటరాజ్, గీసుకొండ తహసీల్దార్లు రియాజుద్దీన్, సంగెం తహసీల్దార్ రాజ్ కుమార్ ఇరిగేషన్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పరివాహక ప్రాంతంలో హై అలర్ట్

భూపాలపల్లి సూర్య ప్రతినిధి/ మహదేవపూర్ జులై 20 మేజర్ న్యూస్ : గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో అధికార యంత్రాంగం అప్రమత్తమై గోదావరి పరివాహక ప్రాంత గ్రామాల్లో హై అలర్ట్ ప్రకటించారు. జిల్లా కలెక్టర్ ఎస్పీలు ఆ ప్రాంతాల్లో పర్యటించి ముంపు గ్రామాల ప్రజలకు ధైర్యం చెబుతున్నారు. ఈ సందర్భంగా వారు అధికారులతో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించిన అనంతరం మాట్లాడుతూ వరద సహాయక చర్యలు క్షేత్రస్థాయిలో తెలుసుకోవడానికి మారుమూల గ్రామాల్లో పర్యటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. విస్తృతంగా భారీ వర్షాలు కురుస్తుండడంతో గోదావరి పరివాహక ప్రాంతాల్లో హై అలర్ట్ ప్రకటించినట్లు ఆయన పేర్కొన్నారు.శనివారం పలిమెల మండలంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ,ఎస్పీ కిరణ్ ఖరే తో కలిసి పర్యటించారు. అంబటిపల్లి శివారులోని పెద్దాంపేట వాగు వంతెనను పరిశీలించి అక్కడి నుండి జిల్లాలో అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించే (ఎమర్జెన్సీ వాటర్ బోట్) వాటర్ బోట్ పనితీరును పరిశీలించి గోదావరిలో బోటులో ప్రయాణించి గోదావరి వరద ఉధృతిని పరిశీలించారు.అక్కడి నుండి మారుమూల గ్రామమైన దమ్మూరులో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విస్తృతంగా కురుస్తున్న వర్షాలు వల్ల క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి మారుమూల ప్రాంతాలలో పర్యటించడం జరిగిందని అన్నారు. క్షేత్ర స్థాయిలో పర్యటించినప్పుడు అధికారులకు ప్రజలకు మధ్య సత్సంబంధాలు ఏర్పడతాయని, తద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోడంతో పాటు విపత్తుల సమయంలో యంత్రాంగం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఇలాంటి పర్యటనల వల్ల క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి అవకాశం కలుగుతుందని, తద్వారా పరిష్కరించడానికి




### ఛత్తీస్ ఘడ్ సరిహద్దు గోదావరి పరివాహక ప్రాంతాలలో పర్యటించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

### అధైర్య పడొద్దు అండగా ఉంటాం

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### అత్యవసరం అయితే తప్ప బయటికి వెళ్లొద్దు

### ఎస్పీ కిరణ్ ఖరే



అవకాశం కలుగుతుందని ఆయన తెలిపారు. విస్తారంగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పలిమెల మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని, గిరివికాస్ పథకం ద్వారా బోర్లు మంజూరు చేసినప్పటికీ త్రి పేజ్ కరెంట్ సరఫరా లేదని, ప్రభుత్వ పాఠశాలలో ఒక్కరే ఉపాధ్యాయుడు ఉన్నారని దమ్మూరు గ్రామస్థులు జిల్లా కలెక్టర్ కు తెలుపగా విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి త్రి పేజ్ విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పలిమెల మండల కేంద్రంలో అధికారుల నివాసాల నిర్మాణాలకు స్థల సేకరణ చేసి ప్రతిపాదనల పంపాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయటికి వెళ్లొద్దని అన్నారు. ఆత్యధిక వర్షపాతం నమోదవుతుందనీ జిల్లాలో గోదావరి నది తో



పాటు ఇతర వాగులు ఉదృతంగా ప్రవహిస్తున్నాయని లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు జిల్లాలో 10 మంది సుశిక్షితులైన సిబ్బందితో వాటర్ బోట్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో వాటర్ బోట్ ఉపయోగించి రక్షణ చర్యలు చేపట్టవచ్చని అన్నారు. దమ్మూరు లాంటి మారుమూల గ్రామాలలో ప్రజలు తమ పిల్లలను ఉత్తమ చదువులు చదివించాలని బాగా చదువుకొని గ్రామానికి మంచి పేరు తేవాలని తెలిపారు.మంచి విద్యతోనే భవిష్యత్ బాగుంటుందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటారం డీఎస్పీ రాం మోహన్ రెడ్డి, తహసిల్దార్ హేమ, ఎంపిడిఓ శ్రీనివాస్, పంచాయితి రాజ్ డి.ఈ సాయిలు, ఎస్.ఐ లు పవన్ ,తమాషా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# భారీ వర్షాల నేపథ్యంలో

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలి


## అధికారులు హె డ్ క్వార్టర్స్‌లో అందుబాటులో ఉండాలి

## జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ ప్రతినిధి, జులై20, మేజర్ న్యూస్(సూర్య): భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులకు సూచించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ మొదటి అంతస్తు లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి జిల్లాలోని రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్దార్స్, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులు, ఇరిగేషన్ అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ, పంచాయితీ రాజ్, సంబధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రానున్న రెండు మూడు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు సూచనల మేరకు అధికార యంత్రాంగం అప్రమత్తమై సిద్ధంగా ఉండాలని ఎలాంటి పరిస్థితులు ఐనా ఎదురుకొనేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.గ్రామాలు,పట్టణాల్లో పాత భవనాలు ఉంటే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, చెరువులు, కుంటలు, వాగులు, వల్ల ప్రవాహం, చెరువుల వద్ద నీటి మట్టం ఎప్పటికపుడు గమనిస్తూ ఉండాలనీ కలెక్టర్ సూచించారు, ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ బృందంలో రెవెన్యూ, పోలీస్,



పంచాయితీ, మున్సిపల్ సిబ్బంది ఉంటారు ఏదైనా సమస్యలు ఉంటే వారు వెంటనే వెళ్ళి పరిష్కరిస్తారని కలెక్టర్ తెలిపారు.భారీ వర్షాల కారణంగా జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లో ఆస్తి, జంతు, ప్రాణ నష్టాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో ఉన్న ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహాల్లో పరిశుభ్రత పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్,మహబూబాబాద్ ఆర్డిఓ అలివేలు, జడ్పీ సీఈఓ నర్మద, డిపిఓ హరిప్రసాద్, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతి భాయి, వెల్ఫేర్ ఆఫీసర్స్ కలెక్టరేట్ ఏఓ వేంకట రమణ, సుపర్డెంట్స్ పవన్ కుమార్, భద్రకాళీ, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తహసిల్దార్స్ ,ఎంపీడిఓస్ తదితరులు పాల్గొన్నారు.





# మార్కెట్ వ్యాల్యూ ప్రకారం నష్టపరిహారం అందిస్తాం

## అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి

పర్వతగిరి ( జూలై 20 )సూర్యా న్యూస్ : వరంగల్ జిల్లా పర్వతగిరి తహసిల్దార్ ఆఫీస్ లో ఏనుగల్లు, చింత నెక్కొండ గ్రీన్ ఫీల్ హైవే రైతులతో సమావేశంలో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, తహసిల్దార్ వెంకటస్వామి, ఎంపీడీవో శంకర్, ఎంపీ ఓ శ్రీనివాస్ ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు. రైతుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, మార్కెట్ వాల్యూ ప్రకారం నష్టపరిహారం అందించేలా చూస్తానని, రైతులు ప్రభుత్వానికి సహకరించాలని ఆమె చెప్పారు. కాగా ఎకరానికి కోటి రూపాయలు నష్టపరిహారం అందించేలా చూడాలని రైతులు ఆమెను కోరారు.



# సీజన్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో నెంబర్ వన్

## ఉమాదేవి మల్టీస్పెషల్టి హాస్పిటల్ డాక్టర్.పృధ్వి రాజ్

పరకాల రూరల్ జూలై 20 మేజర్ న్యూస్: వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి కావున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని గోరువెచ్చని నీరు మాత్రమే తాగాలని ఇంటి చుట్టూ పరిశ్రమ ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పరకాల పట్టణ కేంద్రంలోని



ఉమాదేవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ పృథ్వీరాజ్ జనరల్ ఫిజీషియన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరకాల ప్రజలకు 24 గంటలు వైద్య సేవలు అందించడం కోసమే ఈ వైద్య వృత్తిని ఎంచుకోవడం



జరిగిందని పరకాల పట్టణ కేంద్రంలో ఉమాదేవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేసి పరకాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు 24 గంటలు అందించడం జరుగుతున్నదని వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి అనారోగ్యంగా ఉన్న తక్షణమే ఉమాదేవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వచ్చి వైద్యం చేయించుకోవాలని వారు



తెలియజేశారు. పరకాల పట్టణ కేంద్రంలో 24 గంటలు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ డాక్టర్ పృథ్విరాజ్ జనరల్ ఫిజీషియన్ నెంబర్ వన్ గా నిలుస్తున్నారని పేదవారికి ఉమాదేవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఒక వరం లాంటిది అని అతి తక్కువ డబ్బులతో వైద్య సేవలు అందిస్తూ వైద్య వృత్తికి జీవం పోస్తూ ప్రజలను ఆదుకుంటున్నారని పలువురు వైద్యం చేయించుకున్న పేషెంట్లు వాపోతున్నారు.. అదేవిధంగా ఉమాదేవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో ప్రతి మంగళవారం 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు షుగర్ పరీక్షలు ఉచితంగా చేయడం జరుగుతుందని ఓపి ఉచితంగా చూడడం జరుగుతుందని తెలిపారు. అదే కాకుండా మంగళవారం ఉమాదేవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు డాక్టర్ రాహుల్యా రెడ్డి.గర్భిణీ స్త్రీలకు ఉచితంగా ఓపీలు చూడడం జరుగుతుందని తెలియజేశారు.



## వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఉదృతంగా ప్రవహిస్తున్న జంపన్న వాగు

ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి



తాడ్వాయి జులై 20 మేజర్ న్యూస్ సూర్య : మండలంలో ని ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు ఉప్పొంగే ప్రమాదం ఉందని మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ ఐ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.శనివారం ఆయన సిబ్బందితో కలిసి రెడ్డిగూడెం, కొత్తూరు,కాజు వే జంపన్న వాగు వరద ఉధృతిని పరిశీలించారు. మేడారానికి వచ్చే భక్తులు వరదల పట్ల జాగ్రత్త ఉండాలని సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు.కాజ్వే పైకి వరదకు కొట్టుకొచ్చిన చెట్లను జెసిబి,డోజర్లతో తొలగించారు.అలాగే కటాపూర్,తాడ్వాయి నుండి మేడారం వర్షానికి విరిగిపడిన చెట్లను టాక్టర్లు డోజర్లతో తొలగించి రాకపోకలకు ఇబ్బంది లేకుండా క్లియర్ చేశారు.ఆయన వెంట సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం



జఫర్ గడ్, జులై 20 మేజర్ న్యూస్(సూర్య): మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రంలో శనివారం అంగన్వాడి బాట ఫ్రీ స్కూల్ డే కార్యక్రమంలో భాగంగా శనివారం అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. రెండు నుండి ఐదు సంవత్సరాల పిల్లల్ని అంగన్వాడి కేంద్రాలలో ఐదు సంవత్సరాలు పూర్తయిన పిల్లలను ప్రాథమిక పాఠశాలలో చేర్పించాలని తల్లులకు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనాథ్ అంగన్వాడీ టీచర్స్ రాజకళ లు వివరించారు. అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించే ప్రీస్కూల్ కార్యక్రమాల పట్ల తల్లులకు పూర్తి అవగాహన కల్పించడం జరిగింది.అంగన్వాడీ కేంద్రాలలో పోషక విలువల తో కూడిన పౌష్టికాహారం అందించడం జరుగుతుంది అని తెలిపారు.అంగన్వాడీ కేంద్రాలలో ఆహ్లాదకరంగా ఆటపాటలతో చక్కని విద్యను అందించే అంగన్వాడీ కేంద్రాలలో 2.5 నుండి 5 సం ' లోపు పిల్లలకు చేర్పించాలని కోరారు. చిన్నారులకు విద్యతో పాటు పౌష్టికాహారం అందిస్తాం అని తెలిపారు. అదేవిధంగా తమ్మడపల్లి జి అంగన్వాడి సెంటర్లో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ ఎల్మకంటి రేణుక, రాజ్యలక్ష్మి,ఆశ వర్కర్ అరుణ ఆయాలు రాజాపూల ఉమా రాణి, బుజమ్మ మరియు పిల్లల తల్లీ తండ్రులు పాల్గొన్నారు.

## బాలికల వసతి గృహంలో

# సమస్యలు పరిష్కరిస్తాం

విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూస్తాం

వసతి గృహం సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తాం

పూర్తిస్థాయి వార్డెన్‌ను నియమిస్తాం

జిల్లా సంక్షేమ అధికారి శైలజ

బాలికల వసతి గృహం తనిఖీ

### సూర్య కథనానికి స్పందన



గణపురం జులై 20 మేజర్ న్యూస్ సూర్య: బీసీ బాలికల వసతి గృహంలో ని సమస్యలను పరిష్కరిస్తామని జిల్లా సంక్షేమ అధికారి శైలజ అన్నారు. శనివారం సూర్య మినీ లో బాలికల వసతిగృహానికి వంట మనుషులే దిక్కు అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి జిల్లా అధికారులు స్పందించారు అందులో భాగంగా జిల్లా సంక్షేమ అధికారిని శైలజ శనివారం సాయంత్రం వసతి గృహాన్ని తనిఖీ చేశారు. వసతి గృహం పరిసరాలను పరిశీలించారు. విద్యార్థినిలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం కొన్ని గదులు కురుస్తున్న మాట వాస్తవమేనని ప్రహరీ గోడ కూలిపోయిందని మరుగుదొడ్లు కూడా సరిగా లేవని తమ దృష్టికి వచ్చిందని ఆమె ఈ సందర్భంగా అన్నారు. బాలికల వసతి గృహానికి సంబంధించి ఇప్పటికే కలెక్టర్, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లామని తాత్కాలికంగా నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగిందన్నారు. వసతి గృహం పరిస్థితులను మరోసారి కలెక్టర్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు విద్యార్థినిలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. వసతి గృహంలో ఎలాంటి సమస్యలున్న తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రస్తుతం ఇన్చార్జిగా ఉన్న వార్డెన్ ను పూర్తిస్థాయిలో గణపురం వసతి గృహానికి నియమించేందుకు ప్రయత్నం చేస్తానని శైలజ అన్నారు



## పేదలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



### వర్ధన్నపేట ఎమ్మెల్యే కే. ఆర్ నాగరాజు

హసన్ పర్తి, జూలై 20, మేజర్ న్యూస్ : హసన్ పర్తి మండల కేంద్రంలో ఎం.పీ.డీ.వో ఆఫీస్ పక్కన ఉన్న ట్రైనింగ్ సెంటర్లో లో హనుమకొండ, కాజీపేట, హసన్పర్తి మరియు 55,56,65,66 డివిజన్ల పరిధిలో అనారోగ్యానికి గురైన వివిధ గ్రామాలకు చెందిన 80 మంది బాధితులకు 28 లక్షల రూపాయల సీ.ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు అందచేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ పథకం ద్వారానే కాకుండా, ఆరోగ్య శ్రీ పథకం వర్తించని వ్యాధులకు, పేదలను ఆదుకోవడం కోసం సిఎం రేవంత్ రెడ్డి లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నారని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం రూపొందించిన పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. దేశంలో ఎక్కడలేని విధంగా మన రాష్ట్రములో ప్రజాకర్షక పథకాలను రూపకల్పన చేసిన సిఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బంగారు తెలంగాణ నిర్మాణమే ముందుకు సాగుతున్నారని తెలిపారు. తన నియోజకవర్గంలోని పేదలకు చెక్కులను మంజూరు చేసిన సీ.ఎం రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, హనుమకొండ జిల్లా కిసాన్ సెల్



అధ్యక్షుడు పింగిలి వెంకటరామ్ నరసింహారెడ్డి, మెట్టుగుట్ట చైర్మన్ పైడిపాల రఘు చందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగేళ్లపల్లి తిరుపతి, మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, అజయ్, శ్రీనివాస్ రెడ్డి మరియు డివిజన్ల అధ్యక్షులు కొంక హరిబాబు, కనపర్తి కిరణ్, అయ్యాల రాంరెడ్డి, తోపాటు సీనియర్ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్, పోలేపాక అశోక్, మాజీ సర్పంచ్ విజయ్, మండల గ్రామస్థాయిల నాయకులు వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, తాజా మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, డివిజన్ల సీనియర్ నాయకులు, లబ్ధిదారులు, తదితరులు, పాల్గొన్నారు.

# పోలీసుల సేవలకు జిల్లా ప్రజల సెల్యూట్

### పోలీస్ అధికారుల సేవలకు ప్రజల నుండి ప్రశంసలు
### జోరుగా వర్షం కురుస్తున్న నిరంతరాయంగా పనులు
### జాతీయ రహదారిపై రాకపోకలకు
### ఇబ్బంది కలగకుండా పోలీసుల చర్యలు



ములుగు, సూర్యప్రతినిధి జులై 20 (మేజర్ న్యూస్): గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జిల్లా ప్రజలను అప్రమత్తం చేయడంలో పోలీస్ అధికారులు విశేషంగా స్పందిస్తున్నారు. జోరుగా వర్షం కురుస్తున్న ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగవద్దని వర్షంలో సైతం పోలీస్ అధికారులు విధులు నిర్వర్తిస్తూ తమ సిబ్బందితో సేవలను కొనసాగిస్తున్నారు. జిల్లా ఎస్పీ శబరిష్, ఓఎస్డి ఆదేశాల మేరకు ఫ్రెండ్లీ పోలీస్ ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలను తమ సమస్యలుగా భావిస్తూ రెండు రోజులపాటు నిరంతరం ప్రజాసేవలో తరిస్తున్నారు. శనివారం ఉదయం మల్లూరు బెస్తగూడెం మంగపేట రోడ్డు వద్ద విరిగిన చెట్లను స్థానిక ఎస్సై సురేష్ ఎంతో శ్రమించి తొలగించారు. తాడ్వాయి మండలం కొత్తూరు రెడ్డిగూడెం మధ్యలో గల లో లెవెల్ వంతెన వద్ద వరద తీవ్రతను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ వాగులో కొట్టుకు వస్తున్న చెట్లను తొలగించడంలో తాడువాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తమ సిబ్బందితో ముమ్మరంగా కృషి చేస్తున్నారు. మేడారం కాటాపూర్ రహదారిలో వాహనదారులకు అంతరాయం కలవకుండా రోడ్డుపై కూలిన పలు చెట్లను శనివారం తాడ్వా ఎస్సై తొలగించారు. జాతీయ రహదారిపై చిన్న బోయినపల్లి రహదారిపై కూలిన చెట్లను జెసిబి సహాయంతో స్థానిక ఎస్సై తాజుద్దీన్ తొలగించి రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా శ్రమించారు. ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట, వాజేడు పరిధిలో స్థానిక ఎస్సైలు అచ్చ కమలాకర్ లోతట్ట లోతట్టు ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు. శనివారం ఉదయం జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తున్నడంతో పోలీసు అధికారుల సేవలను జిల్లా వ్యాప్తంగా ప్రజలు ప్రశంసిస్తున్నారు. పోలీస్ అధికారుల సేవలకు సలామంటూ సెల్యూట్ చేస్తున్నారు. ఏది ఏమైనా ఏజెన్సీలో పోలీసులు ప్రజలకు మరింత అందుబాటులో సేవ చేస్తుండటం హర్షనీయం.





# హైకోర్టు జడ్జి జస్టిస్ మౌషిమి భట్టాచార్యకు జిల్లా ప్రధాన జడ్జిల ఘన స్వాగతం

వరంగల్ లీగల్ జులై 20 :మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, వరంగల్, హనుమకొండ జిల్లాల అడ్మినిస్ట్రేటీవ్ జడ్జి జస్టిస్ మౌషిమి భట్టాచార్య హనుమకొండ జిల్లా కోర్టు ప్రాంగణంలో ఇరు జిల్లాల న్యాయాధికారుల సమావేశంలో పాల్గొనేందుకు శనివారం నగరానికి వచ్చారు. ఈ క్రమంలో హనుమకొండ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద హనుమకొండ, వరంగల్ జిల్లా కోర్టుల ప్రధాన న్యాయమూర్తులు సిహెచ్ రమేష్ బాబు వివి నిర్మల గీతాంబ, హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, తదితరులు పుష్పగుచ్చాలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా న్యాయమూర్తులు, వరంగల్ ,హనుమకొండ జిల్లాల న్యాయవాద సంఘాల అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్, మాతంగి రమేష్ బాబు తదితర కార్యవర్గం జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. హైకోర్టు న్యాయమూర్తి కి వినతి పత్రాలు అందించిన వరంగల్ హనుమకొండ జిల్లాల న్యాయవాద సంఘాలు :హనుమకొండ, వరంగల్ జిల్లాలు వేరుగా ఏర్పడిన సందర్భంలో ప్రస్తుతం హనుమకొండ జిల్లా కోర్టు ప్రాంగణంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న వరంగల్ జిల్లా కోర్టుకు వరంగల్ నగరంలో ప్రత్యేక భవనాన్ని కేటాయించాలని, అలాగే వరంగల్ జిల్లాకు ప్రత్యేక ఫ్యామిలీ కోర్టును ఏర్పాటు చేయాలని, కోర్టు సిబ్బంది కొరత ఉన్నందున వెంటనే కోర్టు సిబ్బందిని భర్తీ చేయాలని జిల్లాకు విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మౌషిమి బట్టచార్యకు వరంగల్ జిల్లా న్యాయవాద సంఘం అధ్యక్ష, కార్యదర్శులు తీగల జీవన్ గౌడ్, ముధసిర్ అహ్మద్ ఖయ్యూమి తదితర కార్యవర్గం వినతి పత్రాన్ని అందించారు. ఈ క్రమంలో హనుమకొండ జిల్లా న్యాయవాద సంఘం అధ్యక్ష ,కార్యదర్శులు మాతంగి రమేష్ బాబు, లాడే రమేషులు హైకోర్టు న్యాయమూర్తి కి వినతి పత్రాన్ని అందిస్తూ, హనుమకొండ జిల్లాకు ప్రత్యేక పోక్సో కోర్టును ఏర్పాటు చేయాలని, ఇటీవల ఏర్పాటుచేసిన ఏసీబీ కోర్టు సహా రెండవ అదనపు జిల్లా కోర్టుకు, రెండవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టుకు న్యాయమూర్తులను భర్తీ చేయాలని ,అలాగే మరో రెండు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులను ఏర్పాటు చేయాలని ,హనుమకొండ కోర్టు ప్రాంగణంలోని వేరువేరుగా ఉన్న వరంగల్ ,హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయస్థానాల భవనాలను ఇటీవల నూతనంగా నిర్మించిన టెన్ కోర్టుల నూతన భవనానికి అనుసంధానం చేస్తూ స్కై వే ను ఏర్పాటు చేయాలని, కోర్టు ప్రాంగణంలో కక్షిదారుల సౌకర్యార్థం సులబ్ కాంప్లెక్స్ ను నిర్మించాలని, కోర్టు ప్రాంగణంలో న్యాయవాదులకు కార్ షెడ్లు ఏర్పాటు చేయాలని న్యాయవాద సంఘం సమర్పించిన వినతి పత్రంలో కోరారు. ఈ క్రమంలో హైకోర్టు న్యాయమూర్తి సానుకూలంగా స్పందిస్తూ, పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయవాద సంఘాల అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్ ,మాతంగి రమేష్ బాబులు తెలిపారు. హైకోర్టు న్యాయమూర్తి ని కలిసిన వారిలో ఇరు జిల్లాల న్యాయవాద సంఘాల ఆఫీస్ బేరర్లు, కార్యవర్గం తదితరులు ఉన్నారు.







# అంగన్వాడీ కేంద్రాల్లో ప్రీ ప్రైమరీ విద్య



### అంగన్వాడీలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేసిన జిల్లా కలెక్టర్

### ప్రతి పాఠశాలలో మూడవ శనివారం తప్పనిసరిగా పేరెంట్-టీచర్ సమావేశం నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

బచ్చన్నపేట జులై 20 మేజర్ న్యూస్ సూర్య: ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ప్రీ ప్రైమరీ విద్యను అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలియచేసారు .శనివారం బచ్చన్నపేట మండలంలోని కొన్నె గ్రామంలోని



అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించారు. అక్షరా భ్యాసం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ కు కేంద్రంలోని చిన్నా రులు పుష్పగుచ్చాలతో స్వాగ తం పలికారు.ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో పూల మొక్కను నాటి, జ్యోతి ప్రజ్వ లన చేసి కలెక్టర్ అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అంగన్వాడీలోని 3 ఏళ్ల చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమ ములో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లడారు.అంగన్వాడీ కేం ద్రంలోని ప్రీ ప్రైమరీ విద్యకు సంబంధించిన మెటీరియల్ ను పరిశీలించి, సంబంధిత టీచర్ల



ను అభినందించారు. బొమ్మ రిల్లు, కార్నర్స్, ప్రొఫైల్ బ్యాగ్స్, జూ పార్క్ వంటి ప్రీ ప్రైమరీ విద్యా మెటీరియల్ ను తనిఖీ చేశారు. పిల్లలు చెప్పే కథలను, అంగన్వాడీలో చిన్నారులకు నిర్వహించే కార్యక్రమాలను పర్యవేక్షించారు. చిన్నారుల తల్లులతో సమావేశం నిర్వహించి, 3-5 ఏళ్ల వయసు గల పిల్లలు అంగన్వాడి కేంద్రంలో ఉండేలా చూడాలన్నారు.వారికి ప్రీ ప్రైమరీ విద్యను అందించేందుకు శిక్షణ పూర్తైన అంగన్వాడీ టీచర్లు అందుబాటులో ఉన్నారని పేర్కొన్నారు. వారవారం కేంద్రానికి వచ్చి తమ తమరి పిల్లల వయసుకు తగ్గ ఎత్తు, బరువు కొలతలను పర్యవేక్షించాలని సూచించారు. ఆరోగ్యలక్ష్మి పథకం కింద అందించే పౌష్ఠికాహారం గురించి, కేంద్రాలకు వచ్చే భోజనం తింటున్నారా...లేదా...అని గర్భిణీలు, బాలింతలను అడిగి వారు తెలుసుకున్నారు. ఈ క్రమంలో ప్రతి రోజూ ఐదు సార్లు శుచి రుచికరమైన ఆహారాన్ని తీసుకోవాలని, గుడ్లు, పాలు, పప్పు వంటి బలమైన భోజనాన్ని తినాలని, తల్లీబిడ్డలు ఆరోగ్యవంతంగా ఉండాలని సూచించారు. ప్రతి పాఠశాలలో మూడవ శనివారం తప్పనిసరిగా పేరెంట్-టీచర్ సమావేశం నిర్వహించాలి.అనంతరం మండలంలోని టీజీ మోడల్ పాఠశాలను సందర్శించి, తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశంలో పాల్గొన్నారు.అదే విధంగా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడారు. మధ్యాహ్న భోజనం ఎలా ఉంది ...ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా వింటున్నారా...ప్రతి రోజూ బడికి హాజరవుతున్నారా.. అని విద్యార్థులను అడుగగా, మధ్యాహ్న భోజనం బాగుందని, టీచర్లు చెప్పే పాఠాలను శ్రద్ధగా వింటున్నామని, ప్రతి రోజూ బడికి వస్తున్నామని విద్యార్థులు కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ జయంతి, డీఈఓ రాము,జీసీడీఓ గౌసియా బేగం, సీడీపీఓ రమాదేవి, తహసిల్దార్ విశాలాక్షి, ఎంపి డి ఒ రఘురామ క్రిష్ణ సూపర్వైజర్ కవిత, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

---

## నిర్మాణ పనులలో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్



ములుగు, సూర్యప్రతినిధి జూలై 20 (మేజర్ న్యూస్): జిల్లా కేంద్రంలో నూతన మెడికల్ కళాశాల, సమీకృత కలెక్టరేట్ భవనాల నిర్మాణ పనులలో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా కేంద్రంలో నూతన మెడికల్ కళాశాల, సమీకృత కలెక్టరేట్ భవనాల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణ పనులలో వేగం పెంచాలని, అవసరమైతే అదనపు వర్కర్స్ తో షిఫ్ట్ ల వారిగా పనులు చేయించాలని నాణ్యత ప్రమాణాలు లోపించకుండ వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయం నిర్మాణ పనులు నిర్ణీత కాలంలో డిసెంబర్ మాసంలోపు పూర్తి చేసి అధికారులకు అందించాలని, నూతన కలెక్టరేట్ వచ్చే రహ దారి కూడా వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్ట ర్ వెంట ములుగు మండల తహసీల్దార్ విజయ భాస్కర్ ఉన్నారు.



---

# మత్స్యకారులకు ఫైనాన్స్ కమిషన్ ఏర్పాటు చేయాలి



కాశిబుగ్గ జూలై 20 మేజర్ న్యూస్ (సూర్య) : మత్స్యకారుల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్రం మత్స్య అభివృద్ధి బోర్డు నెలకొల్పాలని, రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ వరంగల్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ సారంగబోయిన ఉమేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఖిలా వరంగల్ తాసిల్దార్ నాగేశ్వరరావుకి శనివారం వినతి పత్రం అందించారు.ఖీలా వరంగల్ పెట్రోల్ పంప్ నుండి తాసిల్దార్ కార్యాలయానికి ముదిరాజ్ కులస్తులందరూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులి రజనీకాంత్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజులకు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసే చేప పిల్లలకు బదులు నగదు బదిలీ చేస్తే ముదిరాజులకు ఉపయోగంగా ఉంటుందని కోరారు, ముదిరాజ్ ఫైనాన్స్ కమిషన్ ఏర్పాటు చేసి 1000 కోట్లు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. చెరువులు కుంటల పై ముదిరాజులకు సంపూర్ణ హక్కులు కేటాయించాలని, మంత్రివర్గ విస్తారణ లో ముదిరాజులకు స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రణాళికలో మాట ఇచ్చినట్లు ముదిరాజులను బిసి డి నుండి బీసీ ఏ లోకి మార్చడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే విధానపరమైన నిర్ణయం తీసుకుంటారని ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చొప్పరి సోమన్న, ముదిరాజ్ ఎన్నారై రాష్ట్ర అధ్యక్షులు చానబోయిన రాజకుమార్,నర్రా ప్రతాప్,శిరబోయిన వాసుదేవ్, రావుల రాజేష్,బొల్ల కుమారస్వామి,బొజ్జ కుమారస్వామి,మేకల కుమార్, తదితరులు పాల్గొన్నారు.